శ్రీరామచంద్ర మిషన్®

# ఎకోస్ ఇండియా

జులై 2008 సభ్యులకు మాత్రమే సంపుటి 1 సంచిక 4


ప్రియమైన సోదర సోదరీమణులకు,

ప్రణామములు.

ఇవి సెలవుల రోజులు కావడం మూలాన దేశంలో ఆశ్రమాలు పిల్లలకోసం, యువత కోసం క్యాంపులు నిర్వహించడంలో తల మునకలై ఉన్నాయి. ప్రతి జోన్‌లోను బాబూజీ మహారాజ్‌వారి పుట్టినరోజు ఉత్సవాలు చక్కగ జరుపుకున్నారు. 50 రోజుల పాటు సాగిన మాస్టరుగారి CIS ఐరోపా దేశాల పర్యటన, సహజమార్గ ఛాయ క్రిందికి ప్రజలనందరిని కూడగట్టడానికి మాస్టరుగారి దీక్షను విశద పరుస్తుంది. పై పర్యటనలోని కొన్ని ముఖ్యమైన ఘట్టాలను, లక్నోలో జరగనున్న భండారాకు జరుగుతున్న తయారీలను ఈ సంచికలో మీ ముందుంచ దానికి ప్రయత్నించాము.

సెప్టెంబరు సంచికకోసం ఆర్టికల్స్ అందవల సిన ఆఖరుతేదీ 2008 ఆగస్టు, 10. రచన లను (100-150 పదాలలో), ఫోటోలతో బాటుగా జోనల్ ఇన్‌ఛార్జిద్వారా పంపవలసి నది.

ఇట్లు

సంపాదకవర్గం







## ఏప్రియల్, మే నెలలో మాస్టరుగారి పర్యటన

### ఢిల్లీ

లక్నోనుండి మాస్టరుగారు ఏప్రియల్ 19న ఢిల్లీకి చేరుకున్నారు. గుర్‌గాం వద్ద కల జోనల్ ఆశ్రమ పునర్నిర్మాణం మనఃపూర్వకంగా, అత్యావశ్యకంగా చేపట్టి, మాస్టరుగారి సందర్శన సమయానికి చక్కగ పూర్తిచేశారు.

పునర్నిర్మించిన ఆశ్రమం మొత్తం రూపురేఖలు మారి, అంతా క్రొత్త దనంతో కనిపిస్తోంది. ధ్యానమందిరాన్ని పెద్దది చేశారు. మాస్టరు కాటేజి, భోజనశాలతో సహా వంటగది, దానికో స్టోరు, క్రొత్త టాయ్‌లెట్ల బ్లాకు, సిమెంటు రోడ్లు, పచ్చని లాన్లు అన్నీ చూడముచ్చటగా ఉన్నాయి.

ఏప్రియల్ 20న మాస్టరుగారు కాటేజిని ప్రారంభించారు. కాటేజి ముందు గల పచ్చని లాన్లు మాస్టరుగార్కి నచ్చాయి. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని మాస్టరుగారు రెండు మొక్కలను నాటారు.

సత్సంగం తరువాత అభ్యాసీలతో మాట్లాడుతూ, పసికూనలకు నామకరణం చేస్తూ, మిఠాయిలు పిల్లలకు పంచుతూ, వాలంటీర్లకు బహుమతులు పంచుతూ గడిపారు. సోదరి రంజన పాడిన భజన్‌లు అందరినీ ఆకట్టుకున్నాయి.





### దుబాయి

మాస్టరుగారి విదేశపర్యటనలకు దుబాయి మజిలీగా తయా రయ్యింది. వారు తమ ప్రయాణాన్ని ఒకేసారి ఎక్కువ దూరం కాకుండా, చిన్న చిన్న దూరాలకు ప్రయాణం చెయ్యడానికి ఇష్టపడడం దీనికి కారణం.

ఏప్రియల్ 22న సోదరుడు అజయ్ భట్టరుగారు, మరో 25 మంది భారత్ అభ్యాసీలు వెంటరాగా వారు ఢిల్లీనుండి దుబాయికి విమానంలో వెళ్ళారు. ఒక అభ్యాసీ ఫ్లాట్‌లో బసచేసి, దాని క్రింది భాగంలో ఉన్న కమ్యూనిటీ హాలులో సత్సంగాలు నిర్వహించారు. వీలు చేసుకుని వారు అబుదబి సెంటరుకు వచ్చారు. ఏప్రియల్ 25 రోజున UAE నలుమూలల నుండి వచ్చిన సుమారు 350 మందితో దుబాయిలోని ఇరానియన్ క్లబ్బువద్ద సత్సంగం నిర్వహించారు. ఒక గంటసేపు సాగిన సిట్టింగులోని నాణ్యతను చూసి, అందుకు అక్కడి ప్రశిక్షకులు చేసిన మంచి పనికి వారిని మెచ్చుకున్నారు. ఏప్రియల్ 26వ తేదీన అక్కడినుండి మాస్కోకు బయలుదేరారు.





## CIS అభ్యాసీలమీద కురిపించిన కాంతికిరణాలు

దాదాపుగా ఒక దశాబ్దం తరువాత మాస్టరుగారు రష్యా, బెలారస్‌లను సందర్శించి, CIS ప్రాంతం (ఇంతక్రితం USSR/రష్యన్ భాష మాట్లాడే దేశాలు) లోని అభ్యాసీల హృదయాలను రంజింపచేశారు. మాస్కోలో క్లైజ్‌మా పెన్షనాట్ వద్ద బాబూజీ మహరాజ్ గారి జన్మదిన ఉత్సవాలకు హాజరయ్యారు. అక్కడకు చేరిన 450 మంది అభ్యాసీల ఆధ్యాత్మిక అవసరాలను ఆదుకున్నందుకు ఆనందించారు. కష్టతరమైన ప్రయాణాలు చేసినప్పటికీ, ఎంతో ఎక్కువైన తన రోజువారీ కార్యక్రమాలున్నప్పటికీ, వాటివలన వారికి ఆరోగ్య సమస్యలు ఎదురౌతున్నప్పటికీ, వారు సంతోషంగా ఉండి అభ్యాసీలతో (తరచుగా ధారాళమైన రష్యన్ భాషలో) మాట్లాడారు సహజమార్గ బోధనలు, సాధన పద్ధతులు గురించి వివరించారు. మాస్కో కొరకు ఆశ్రమం / ధ్యానమందిర నిర్మాణానికి ఒక రూపాన్ని ఏర్పరచి, దానికోసం స్వయంగా నిధులు ప్రోగుచేశారు.

మాస్కోలో ఒక వారం గడిపి, తరువాతి ఐదు రోజులు మిన్స్కలోను బెలారస్‌లోను, ప్రేమాస్పదులైన 250 మంది అభ్యాసీల నడుమ గడిపారు. మిన్స్క యోగా సెంటరు కొరకు వారు శంకుస్థాపన చేశారు. దానిని సో॥ ఐగర్ ఓనిశ్చెంకో నిర్మిస్తారు. కాని దానిని సత్సంగం, మిగిలిన ఇతర కార్యక్రమాలు నిర్వహించడానికి అది మిషను అధీనంలో ఉంటుంది.

ఆరోగ్యకారణాలవల్ల మాస్కోలో అభ్యాసీలు నిర్వహించిన సుందరమైన, ప్రేమతో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలకు మాస్టరుగారు హాజరు కాలేకపోయారు. కాని మిన్స్క ఆశ్రమం ఆవరణలో బెలారస్ అభ్యా సీలు వారి ముందు చేసిన నృత్యగీతాలను తిలకించి ఆ లోటును భర్తీ చేశారు. నిజానికి అది చక్కని నీరెండతో కూడి, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని, రష్యన్ భాష మాట్లాడే దేశాలలో తమ ప్రియతమ మాస్టరుగారి సందర్శనాన్ని పురస్కరించుకొని, ప్రకృతి పులకించినట్లు ఉంది.

## ఐరోపా దేశాలకు పయనం



బాల్టిక్ దేశమైన లాట్వియా ఇంతక్రితం సోవియట్ దేశము. ఇప్పుడది ఐరోపాలో ఒక భాగము. దాని ముఖ్యపట్టణమైన 'రైగా'లో 40 మంది అభ్యాసీలతో మన స్వంత ధ్యానమందిరం ఉంది. ఆ పట్టణం సుందరమైన సముద్రపు ఒడ్డుగా పేరొందింది. మే 6వ తేదీన, మిన్స్క (బెలారస్) నుండి రైగాకు మాస్టరు గారు విమానంలో పయనమయ్యారు. అక్కడ రెండు రోజులు సముద్రపు ఒడ్డున ఉన్న హోటల్‌లో బసచేసి, తన గదిలోనే రెండు సత్సంగ్‌లు నిర్వహించారు.

వెన్నులోను, కాళ్ళలోను చాల నెప్పి ఉన్నప్పటికీ వారు తమ ఐరోపా పర్యటన ఇంకా కొనసాగించడానికే నిర్ణయించుకున్నారు. ఒకరి కష్టం కోసం, అందరూ ఎందుకు బాధపడాలి అన్నది వారు చూపిన కారణం.




తమ ఆరోగ్యాన్ని చూసి, తన కార్యక్రమాన్ని కొద్దిగ మార్చుకుని డెన్మార్క్‌లోని వ్రాడ్స శాండే ఆశ్రమానికి, మూడు వారాలుండడం కోసం వెళ్ళారు. ఇక్కడ కొద్ది రోజులలోనే వారి ఆరోగ్యం బాగయ్యింది. ఐరోపా అభ్యాసీలు జట్లుగా రావడం ప్రారంభించారు. మొత్తం 1200 మంది వచ్చారు. మాస్టరుగార్కి వ్రాడ్స మరొక ఇల్లులాంటిది. తరచుగా చుట్టుప్రక్కల స్థలాలకు, ఒక్కోసారి ఆశ్రమంలోని వంటగదిలోనికి, భోజనశాలలోనికి, ధ్యానమందిరం దగ్గరకు, నడక సాగిస్తుంటారు. చాలసార్లు అభ్యాసీలందరితో బాటుగా బయట కూర్చుంటారు. వారు తన కాటేజి వెనుకభాగంలో కూర్చొని సిట్టింగు ఇచ్చినప్పుడల్లా అభ్యాసీలు మిట్టపల్లాలుగా ఉన్న ఆ ప్రాంతమంతా కూర్చుంటారు.

మాస్టరుగారు వ్రాడ్స శాండే ఆశ్రమాన్ని అంతర్జాతీయ ఆశ్రమంగా ప్రకటించారు. ఈ విషయంలో వారు ఒక చిన్న ప్రసంగాన్ని రికార్డు చేసి చుట్టుప్రక్కల ఉన్న యువతను ప్రత్యేకంగా వ్రాడ్సకు రమ్మని ఆహ్వానించారు.








వారు 70 మంది అభ్యాసీలు వెంటరాగా మే 26వ తేదీన ఉదయం బయలుదేరి, నాలుగు దేశాలు దాటి, 600 కిలోమీటర్లు ప్రయాణించి ప్యారిస్ చేరుకున్నారు. అక్కడ వారు ఒక హోటల్‌లో బస చేసి, 28వ తేదీన 200 మంది అభ్యాసీలు హాజరుకాగా ప్యారిస్ ఆశ్రమంలో సత్సంగం నిర్వహించారు.

తరువాతి అయిదు రోజులు క్యాలెట్‌లో పర్వతాలకు దగ్గరగా ఉన్న ఒక అభ్యాసీ ఇంటిలో ఉన్నారు. ఇక్కడ వారు చక్కగా విశ్రాంతి తీసుకున్నారు–కోలుకున్నారు. వారు ఇక్కడనుండి మాంట్ పెల్లీర్ ఆశ్రమానికి ఎలాగోలా వెళ్ళి హాజరైన 150 మందికి సత్సంగం నిర్వహించారు.



జూన్ 5వ తేదీన, ఆల్ప్సు పర్వతాలను దాటి, 13 కిలోమీటర్లు పొడవున్న సొరంగంలో ప్రయాణించి ఇటలీలోని మిలన్ చేరుకున్నారు. మన మిషను సెంటరైన 'ఆస్తా'లో ఆగి, అక్కడ మధ్యాహ్నం ఇటాలిన్ భోజనాన్ని ఆస్వాదించారు. మరుసటిరోజు మిలన్‌లోని క్రొత్త ధ్యానమందిరాన్ని ప్రారంభించి ఆరోజు, మరునాడు అక్కడ సత్సంగాలు నిర్వహించారు.

CIS మరియు ఐరోపా యొక్క చారిత్రాత్మక పర్యటనను ముగించుకుని జూన్ 8వ తేదీన దుబాయికి విమానంలో ప్రయాణమయ్యారు. అక్కడినుండి 15వ తేదీన భారత్ చేరుకుంటారు.

## మలంపుఴా వద్ద SMSF రిట్రీట్ సెంటరు

కేరళలోని మలంపుఴా రిట్రీట్‌సెంటరు 14-4-2008 నుండి పనిచేయడం ప్రారంభించింది. ఇది మిషను యొక్క మొట్టమొదటి రిట్రీట్ సెంటరు. పూణెలోని రెండవది కూడ పనిచేయడం ప్రారంభమైంది.


ఈ సెంటరులో 48 మంది అభ్యాసీలుండవచ్చును. హాస్టలు కట్టడం, ఒకటి స్త్రీలకు, మరొకటి పురుషులకు గాను రెండు భాగాలుగా విభజింపబడింది. సాధ్యమైనంతవరకు పెద్దవారిని క్రింది అంతస్తులో ఉంచు తారు. అందులో ఉండేవారికి మంచాలు, పరుపులు, దుప్పట్లు సరఫరా చేస్తారు. ఇక్కడ ఉండడానికి రుసుము ఏదీ చెల్లించనవసరం లేదు. ఎవరైనా కనీసం మూడు రోజుల నుండి, అత్యధికంగా ముప్పై రోజుల వరకు ఉండ వచ్చును. భార్య, భర్తలిద్దరిని ఒకేసారి అనుమతించరు. ఇక్కడ పిల్లలకు అనుమతిలేదు.

చెంబన బస్‌స్టాపుకు దగ్గరలో 'కవ' అనేచోట ఈ సెంటరు నిర్మింపబడింది. ఇది మలంపుఴా బస్‌స్టాండు నుండి ఆరు కిలోమీటర్లు, పలక్కాడ్ జంక్షన్ రైల్వే స్టేషను నుండి 15 కిలోమీటర్లు, పలక్కాడ్ ఊరునుండి 20 కిలో మీటర్లు, కోయంబత్తూరు విమానాశ్రయం నుండి 55 కిలోమీటర్లు దూరంలో ఉంది. పలక్కాడ్‌నుండి మలంపుఴాకు నిత్యం బస్సులు నడుస్తాయి. మలంపుఴా నుండి సెంటరుకు రావడానికి టాక్సీలు, జీపులు, ఆటోరిక్షాలు లభిస్తాయి. మలంపుఴా నుండి 'కవ'కు బస్సులు కూడ ఉన్నాయి కాని తరచుగా లేవు. బస్సుమీద ప్రయాణం చేసేవాళ్ళు చెంబన బస్సుస్టాపు వద్ద దిగి సెంటరుకు నడిచిరావాలి. ప్రయాణీకుల సౌకర్యార్థం చెంబన బస్‌స్టాపు వద్ద SMSF బోర్డుకూడ పెట్టడం జరిగింది. తెలుసుకోవడం కోసం, చెంబన బస్‌స్టాపు వద్ద ఒక విద్యుత్ ట్రాన్స్‌ఫార్మరు ఉంటుంది. అది చూడవచ్చును.

ఈ సెంటరును సందర్శించడానికి తేదీలను నిర్ణయించుకోవడానికి ఈ క్రింది వెబ్‌సైటు సందర్శించండి.

http://sahajmarg.org/welcome/retreat/index.html

## మాస్కోలో "అవర్ మాస్టరు" విడుదల




"అవర్ మాస్టర్" అనే పేరుతో ఒక పుస్తకం 2008, ఏప్రియల్ 30వ తేదీన మాస్కోలో మాస్టరుగారి కర కమలాల మీదుగా విడుదలైంది. మాస్టరుగారితో ఎన్నో సంవత్సరాలుగా అనుబంధమున్న అభ్యాసీలు వ్రాసిన రచనల సంకలనమే ఈ పుస్తకం. గుర్తుంచుకోదగిన వారి అనుభవాలను చక్కగా ఇందులో పొందుపరచారు.

## లక్నో



ఏప్రియల్ 16వ తేదీన మాస్టరు గారు లక్నో సందర్శించి, పండుగ వాతావరణంలో నూతనంగా నిర్మించిన మాస్టరు కాటేజిని ప్రారంభించారు. అది రెండు ఎకరాల స్థలంలో, చుట్టూ పచ్చదనంతో చూడచక్కగా ఉంటుంది. ఈ ఉత్సవంలో వివిధ పట్టణాల నుంచి దాదాపు 4000 మంది వచ్చి పాలుపంచుకున్నారు.

## జూలై ఉత్సవాలకు కౌంట్ డౌన్

2008 జూలై 23 నుండి 25 వరకూ, ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహింపబడే మాస్టరుగారి 81వ జన్మదినోత్సవాల గురించి పాఠకులకు మరొకసారి గుర్తుచేస్తున్నాం. ఈ ఉత్సవాలకు సన్నాహాలు పూర్తి ఊపుతో నడుస్తున్నాయి. దేశం మొత్తంమీద ఇప్పటికి 25000 మంది డెలిగేట్లు నమోదు చేసుకున్నారు. ఈ సంఖ్య 35000 కు చేరుతుందని భావిస్తున్నాము.

లక్నో ఆశ్రమం సీతాపూర్-హర్దొయి బైపాస్ రోడ్డుమీద, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజిమెంటు దగ్గర ఉన్నది. అది వంద ఎకరాల భూమిలో ఉంది. అది లక్నో రైల్వే స్టేషను నుండి 20 కిలోమీటర్లు, విమానాశ్రయం నుండి 25 కిలోమీటర్లు దూరంలో ఉంది. రెండు ప్రదేశాలనుండి తీసుకువెళ్ళడానికి, తీసుకురావడానికి కూడ అందరి అభ్యాసీలకోసం ఏర్పాట్లు చేయబడ్డాయి.

జూలై మాసం వేడిగానూ, తేమగానూ ఉంటుంది. కనుక అభ్యాసీల సౌకర్యార్థం గొడుగు లేదా రైను కోటు ఇంకా విసనకర్ర కూడా తెచ్చుకోమని కోరడమైనది. 1,50,000 చ॥ అడుగుల విస్తీర్ణం గల ధ్యానమందిరము, 1,00,000 చ॥ అడుగుల విస్తీర్ణం గల వంట, భోజనశాలలు మొత్తం వాటర్‌ప్రూఫ్ టెంటులతో కప్పబడుతున్నాయి. అంబులెన్స్‌తో సహా మెడికల్ సెంటరు, బ్యాంకింగ్, ఇంటర్‌నెట్, విశాలమైన క్యాంటీను, పిల్లల కార్నర్, పుస్తకాల స్టోరు, రిజిస్ట్రేషను కౌంటర్లు ఇవి తయారవుతున్న ముఖ్యమైన సదుపాయాలు.


సాధారణ వసతి సౌకర్యం అభ్యాసీ సోదరులకు, సోదరీమణులకు ఉచితంగా లభిస్తుంది. బెడ్డింగు అమ్మకానికి లభిస్తుంది. కాని ముందు వచ్చిన వారికి ముందుగా బెడ్డింగులు అద్దెకు కూడ లభిస్తాయి. పరుపులు, దిండ్లు, దుప్పట్లు, దోమతెరలు గల మంచాలతో కంఫర్ట్ డార్మిటరీలు సమకూర్చబడుతున్నాయి.

ఈ ఉత్సవాలలో వివాహం జరుగుతున్న అభ్యాసీల కుటుంబాలకు, లేదా పెండ్లిరోజులు జరుపుకుంటున్న జంటల బంధువులకు, వారి సౌకర్యార్థం ఉదయం అల్పాహారం, రాత్రి భోజనానికి ప్రత్యేకమైన ఏర్పాట్లు ఉంటాయి.

ఈ ఉత్సవాలకు ముందు, తరువాత కూడ చాలమంది వాలంటీర్లు కావలసి ఉంటుంది. 3000 మంది పైబడి పిల్లలు వస్తారని భావిస్తున్నాం. కనుక, వారి ఆలన పాలన చూసుకొనే నిమిత్తం శిక్షణ పొందిన వాలంటీర్లు కావలసి ఉంటుంది. అందుచేత ఇష్టమున్న వాలంటీర్ల పేర్లను mehrotrashyamji@yahoo.co.in. కు పంపించవలసినదిగా అన్ని సెంటర్లను కోరడమైనది.

ఈ ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించడానికిగాను మీ అందరి సహాయ సహకారాలను కోరుతున్నాం. ఈ మంగళకరమైన తరుణాన్ని చిరస్మరణీయం చేద్దాం.

## బాబూజీ 109వ జన్మదినోత్సవాలు



### మైసూరు

మైసూరు, హస్సన్, హున్‌సూర్, హోసూర్, చికమగళూరు, కొల్లేగల్, బెంగుళూరు, పెరియపట్నం, కుశాల్‌నగర్, టి. నర్శీపురం, చమ్రాజనగర్ సెంటర్ల నుండి అభ్యాసీలు కలసి మొత్తం 450 మంది పూజ్య బాబూజీ మహరాజ్ గారి పుట్టినరోజు పండుగ జరుపుకోవడానికి మైసూరు రీజనల్ ఆశ్రమానికి వచ్చే సరికి ఏప్రియల్ 30వ తేదీన దానికి ప్రత్యేకంగా ప్రాణం పోసుకున్నట్లయింది.



రెండు సత్సంగాలేకాక అభ్యాసీలు ఆ రోజంతా ఉపయుక్తంగా గడిపారు. బాబూజీ మహరాజ్‌గారి జీవితచిత్రం వీడియోను వీక్షించారు. సోదరి కల్పన బాబూజీ మహరాజ్‌వారి చిత్రాలను చూపించారు. హున్‌సూర్ అభ్యాసీలు అదే విషయంమీద క్విజ్ కార్యక్రమం నిర్వర్తించారు. ఆ తరువాత పిల్లలు పాటలు పాడారు, నాటికలు, ప్రార్థనలు, ప్రసంగాలు ప్రదర్శించారు. మన పద్ధతి గురించి, మన మాస్టర్ల గురించి పిల్లలు అంత చక్కగ మాట్లాడడం అందరికి చాల హృదయానందమైంది.

మొత్తం వాతావరణమంతా మాస్టరుగారి సమక్షంతో ఛార్జి చెయ్యబడిందని వేరే చెప్పనవసరం లేదు. అక్కడ హాజరైన వారంతా ఆధ్యాత్మికంగా ఎంతో లబ్ధిని పొందారు.

### ఉత్తరాఖండ్

హిమాలయ సానువు, ఈ పర్వత ప్రాంతమంతా బాబూజీగారి పుట్టినరోజు పండుగ నాడు వారి నామాన్ని ప్రతిధ్వనించాయి. హిమాలయాలలోని మార్గదర్శక ఆశ్రమమైన సత్కోల్‌లో, చుట్టుప్రక్కల సెంటర్లనుండి 140 మంది అభ్యాసీలు కలిసి ఈ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. రాష్ట్ర ముఖ్య పట్టణమైన డెహరాడూన్‌లో బాబూజీ మహరాజ్‌గారి జీవితం మీద వీడియో, ప్రసంగాలు, బోధనలు, భజనలు జరిగాయి. సత్సంగాలు నిర్వహించారు. మిగిలిన సెంటర్లయిన రూర్కీ, పిథోరాఘర్, హల్ద్వానీ, కాశీపూర్ వంటి చోట్ల ఈ రోజును భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.

### కొల్హాపూర్

కొల్హాపూర్, మీరజ్, సతారా, పూణెలనుండి అభ్యాసీలు చాలమంది వచ్చి చేరారు. బెల్‌గాం, గుల్‌బర్గా, గోండియాలనుండి కూడ అక్కడక్కడ కొంత మంది వచ్చారు.

ఈ రోజున రెండు సత్సంగాల నడుమ బాబూజీ మహరాజ్‌గారి జీవితంమీద, వారి బోధనల మీద ప్రసంగాలు నడిచాయి. సోదరి నూరి, సోదరుడు గోపాల్ బాబూజీగారి ప్రాపంచిక జీవితంమీద లాలాజీ మహరాజ్‌గారి సంరక్షణలో వారి ఆధ్యాత్మిక వికాసంమీద ప్రసంగించారు. సోదరి లతాపాటిల్ బాబూజీ గారికి, వారి ప్రధాన శిష్యుడు, మన మాస్టరుగారి మధ్యగల సంబంధ బాంధవ్యాల గురించి మాట్లాడారు. సో॥ ఏ.ఎన్. కులకర్ణి, సోదరి అరుంధతి కాలె, సోదరుడు సుధాకర్ జోషిలు బాబూజీగారితో వారి వారి అనుభవాలను విశదీకరించారు.

సోదరి స్నేహ రాజురికర్ గానం చేసిన భజనలతో ఆరోజు పరిసమాప్త మయింది. అన్ని సెంటర్లనుండి వచ్చిన అభ్యాసీలు అలుపెరగకుండా వాలంటరీ పనులు చేసి ఉత్సవాలను విజయవంతం చేశారు.

### వడోదరా

గుజరాత్ జోన్‌లోని 1300 మంది అభ్యాసీలతో వడోదరా సెంటరు ఆతిథ్య మిచ్చి, ఈ ఉత్సవాలను నిర్వహించింది. తన సుకుమారమైన చినుకులతో ప్రకృతి తన కృపను ప్రసాదించింది. ఎంతో గాఢంగా సాగిన గొప్ప సత్సంగం తరువాత, "మాస్టర్స్ ఛాయిస్" అనే డివిడిని వేశారు. అందులోని సంగీతం, ధ్యానంలో మృదువుగా తయారైన హృదయాలను కరిగించింది. పూజ్య గురువర్యులు గోవాలో ప్రదానం చేసిన ప్రసంగాన్ని ఇంగ్లీషులోను, గుజరాతీలో కూడ చదివి వినిపించారు.

అంతరంగాన్ని మాస్టరుగారితో శాశ్వతంగా అనుసంధానం చేసి ఉంచవలసిన అవసరాన్ని, ధ్యానం సమయం కంటె మిగిలిన సమయాలలో కూడా వారి సమక్షాన్ని ఎప్పుడూ అనుభవించవలసిన అవసరాన్ని సో॥ సురేష్ నొక్కి చెప్పారు. సార్థకమైన పురోభివృద్ధిని సాధించడం కోసం, ఆధ్యాత్మికత అంటే ప్రాముఖ్యతను ఆపాదించడం, శ్రద్ధ ఎక్కువగా చూపడం పట్ల అందరిని ప్రేరేపించారు. సో॥ రాజేంద్ర రాథోడ్ చేసిన "అభివృద్ధి సాధించడానికి వాలంటరీ పని గొప్ప మార్గం" పైన చేసిన ప్రసంగం అక్కడి అభ్యాసీలను 2008 జులై ఉత్సవాలకు తమ పేర్లను ఇచ్చేలా ప్రేరేపించింది.

మధ్యాహ్నం భోజనం తరువాత అభ్యాసీలందరూ ధ్యానమందిరంలో చేరి ఆనంద్, అంక్లేశ్వర్, భారుష్, భావ్‌నగర్, వడోదరా సెంటర్లవారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాన్ని ఆస్వాదించారు. అభ్యాసీలు, వారి పిల్లలు పాటలు పాడారు, నాటికలు, నాట్యాలు ప్రదర్శించారు.

మధ్యాహ్నం తేనీరు తరువాత సోదరి సుమన్ దేవె, సోదరులు భరత్ తన్నా, పునీత్ లాల్‌భాయిలు ప్రసంగించారు. వాళ్ళు వరుసగా "సహజమార్గ అభివృద్ధికి స్త్రీల పాత్ర", "సాధన సక్రమంగా చేయుట", "సహజ మార్గంలో యువత పాత్ర" అనే అంశాలమీద ప్రసంగించారు. దీని తరువాత బాబూజీ మహరాజ్‌గారి ఐరోపా పర్యటన వీడియో వేశారు.



## ఓపెన్ హౌస్ సభలు

### మంగుళూరు



2008 ఏప్రియల్ 3వ తేదీన మంగుళూరు లోని చేతన పాఠశాల లో ఓపెన్‌హౌస్‌ను నిర్వహించారు. ఇది ప్రత్యేకంగా విద్యార్థుల తల్లిదండ్రులకని ఉద్దేశింపబడింది. పాఠశాల ట్రస్టీ అయిన డా॥ సబితగారి శ్రద్ధతో సెంటర్ ఇన్‌ఛార్జి సోదరి గీతా ఆచార్య సహాయసహకారంతో ఇది నిర్వహింపబడింది.

మిషన్ ప్రశిక్షకురాలు, దగ్గరలోని ఉప్పినంగాడి కాలేజీలోని బోధకురాలు అయిన సోదరి వసంతకుమారి ప్రసంగించారు. తరువాత ప్రశ్న జవాబులు కార్యక్రమం జరిగింది. అందులో – ప్రజలను, పిల్లలను అర్థం చేసుకోవడం, వారి శక్తులు బలహీనతలతో సహా అంగీకరించడం, ప్రేమ ఆధారిత ఓర్పు, సహనాల ఆవశ్యకత వంటివి చర్చించబడ్డాయి. జీవితంలో సరియైన వైఖరులు అభివృద్ధిపరచుకోవడంలో ఆధ్యాత్మికత ఏ విధంగా సహాయ పడుతుంది అనేది వివరించడం జరిగింది. అక్కడ హాజరైన తల్లిదండ్రులు సానుకూలంగా, శ్రద్ధతో స్పందించారు.

### కర్కాల



సో॥ రామానంద్ భట్ ఇంట్లో, (ఆనెకెరె, కర్కాల వద్ద), 2008 మే 18వ తేదీన నిర్వహించిన ఓపెన్ హౌస్‌కు 20 మంది అతిథులు హాజరయ్యారు. మంగుళూరు సోదరి పుష్ప సహజమార్గ పద్ధతి, సమతుల జీవనం కోరుకునేవారికి సహజమార్గం ఏమి ప్రసాదిస్తుంది అనే వాటిమీద పరిచయాత్మక ప్రసంగం చేసింది. ఆమె తన ప్రసంగాన్ని వేద వాఙ్మయం నుండి, భగవద్గీత నుండి, బుద్ధిజం నుండి, మరికొన్ని భక్తి గీతాలనుండి చాల చక్కని ఉదాహరణలను ఇస్తూ ముగించారు.

### ఉడిపి

రోబోసాఫ్ట్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటుచేసిన దానికి సుమారు వందమంది రోబోసాఫ్ట్ ఉద్యోగులు హాజరయ్యారు. అందులో "మరింత మంచి జీవితం కోసం ధ్యానం" అనే కార్యక్రమంలో సో॥ రామానంద్ భట్ సహజమార్గాన్ని పరిచయం చేసి, సో॥ మోహన్‌ను విశదీకరించి సహజమార్గం గురించి చెప్పమన్నారు. సో॥ మోహన్ ధ్యానం గురించి, ధ్యానం యొక్క చరిత్ర, ధ్యానం యొక్క ఆవశ్యకత, మానవ పరిణామ క్రమం, సవరింపబడిన సహజమార్గపు రాజయోగం గురించి ప్రసంగించారు.

మొత్తం 44 మంది సాధన ప్రారంభించడానికి ఉత్సుకత చూపారు. వారికి జూన్ 9వ తేదీ నుండి సిట్టింగులు ఇవ్వడానికని ఏర్పాట్లు చేయడమైంది.

## ఒక అడుగు ముందుకు - దావణగిరి సెంటర్, కర్నాటక

పూజ్య గురువర్యుల ఆశీస్సులు, వారి అనుమతితో దావణగిరి సెంటరు రెండు ఎకరాల పంట భూమిని 2008 జనవరి 24న కొన్నారు. అది దొడ్డబత్తి గ్రామంలో, దావణగిరి, హరిహర టౌనునుండి 8 కిలోమీటర్ల దూరంలో ఉన్నది.

ఇక్కడ ఈ రెండు సెంటర్లకు కలిపి ఒక ఆశ్రమం వస్తుంది. ఇదికాక, అభ్యాసీల ఇళ్ళకోసమని రెండున్నర ఎకరాల భూమిని కూడ కొన్నారు.

ఇక్కడ ఈ చిత్రం ప్రక్కనున్న గుట్టమీద నుండి తీసినది. ఎరుపు రంగుతో నెం. 1 గా గుర్తింపబడిన భాగం మిషను కోసం నెం. 2గా గుర్తింపబడిన భాగం అభ్యాసీల కాలనీ కోసం.




## షోలాపూర్‌లో ఆశ్రమంకోసం మొదటి అడుగు



"రాబోవు దశాబ్దంలో ఆశ్రమాల సంఖ్య బాగా పెరుగుతుంది. ఈ యత్నాన్ని మనం సానుకూలంగా ఆహ్వానిద్దాం. పెరుగుతున్న అవసరాలను ఎదుర్కోవ డానికి కట్టడాలను నిర్మించడం వివేకవంతమైన పని" అని విస్పర్స్ ఫ్రం ద బ్రైటర్ వరల్డ్‌లో జులై 6, 2003న బాబూజీగారిచ్చిన సందేశంలో చెప్పారు.

మే 29వ తేదీన షోలాపూర్ అభ్యాసీలు ఈ విషయంలో ఒక అడుగు ముందుకు వేశారు. ఒకటిన్నర ఎకరాల స్థలాన్ని కొన్ని తగిన సమయంలో ఆశ్రమ నిర్మాణం కోసం మిషనుకు అంకితం చేశారు. ఆ భూమి అక్కల్ కోట రోడ్డులో షోలాపూరుకు 5 కిలోమీటర్ల దూరంలో ఉంది.

సో॥ ఎ.పి. దురై, జాయింట్ సెక్రటరీ, SRCM, సో॥ ఎస్. వైద్య, జోనల్ ఇన్‌ఛార్జి గార్లు భూమి రిజిస్ట్రేషన్ సమయంలోను, ఆనాటి తదితర కార్యక్రమాలకు హాజరుగా ఉన్నారు. ఈ సందర్భంగా షోలాపూర్, బార్షి, ఒస్మానాబాద్, లాతూర్, అవుశా సెంటర్లనుండి 120 మంది అభ్యాసీలు హాజరయ్యారు. సోదరి అనసూయా రామచంద్రన్‌గారు వారిలో చెప్పుకోదగిన అభ్యాసి. ఆమె చాల సంవత్సరాల క్రితం షోలాపూర్‌లో మొట్టమొదటి ప్రశిక్షకురాలిగా సేవలందించి ఉన్నారు.

## వేసవి శిబిరాలు

### బెంగుళూరు

2008 మే, 24వ తేదీ శనివారం రోజున, 3-18 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలు 40మంది ఒకరోజు వేసవి శిబిరానికి హాజరయ్యారు. వాలంటీర్లు, పిల్లల తల్లిదండ్రులు సహాయపడ్డారు. పరిచయాలతోటి, యోగాతోటి రోజు మొదలైంది. వయసులవారీ పిల్లలను రెండు గ్రూపులుగా విభజించారు. అందులో వివిధరకాలైన ఆటలు ఆడించారు. ఆలోచనాపరమైన ఆట 9×9 చదరాలతోను, పిల్లల చేతులు ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో అచ్చులు పోసే కళాత్మకమైన ఆట, ఆ చేతి అచ్చుకు రంగులు పూయడం, పాటలు, క్రికెట్, కుక్క-ఎముక మొదలైన ఎన్నో ఆటలు, పిల్లలు అప్పటికప్పుడు నేర్చిన ఆటలు రోజంతా ఆడించారు. VBSE టీము విలువల గురించి ఉద్బోధించారు. ఆహారం విషయంలో కూడ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. మధ్యాహ్నపు పానీయంగా ఐస్‌క్రీము, సాయంత్రం పండ్ల సలాడ్‌ను ఇచ్చారు. అలా రోజంతా చాలా సంతోషకరంగా గడిపారు.




### అహ్మదాబాదు

ఇప్పుడు అహ్మదాబాదు సెంటరులో అభ్యాసీల పిల్లలకు వేసవి శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహింపబడుతున్నాయి. అటువంటి నాల్గవ శిబిరం ఈ సంవత్సరం మే 26 నుండి 29 వరకు 34మంది పిల్లలతో నిర్వహింపబడింది. క్రొత్త స్నేహ ప్రపంచాన్ని వారికి అందివ్వడమేగాక వారిలోని సృజనాత్మక శక్తిని వెలికితీసే వాతావరణాన్ని సృష్టించడమే దీని వెనుక ముఖ్యోద్దేశము.

క్రొత్త కథలు సృష్టించి వ్రాయడం, ట్రెజర్‌హంట్, చేతికళలు, కుండలు చేయడం, క్విజ్ ప్రోగ్రాంలు లాంటి కార్యక్రమాలు నిర్వహింపబడ్డాయి. ISKCON మందిరానికి వెళ్ళిన విహారయాత్రలో పిల్లలు చాల ఆనందించారు. అక్కడి పెయింటింగులలో శ్రీకృష్ణభగవానుని జీవిత విశేషాలు తెలుసుకున్నారు. సుందరవన ప్రకృతి పార్కులో పాముల గురించి, వాటి జీవనం గురించి తెలుసుకున్నారు. ఆఖరిరోజున వాళ్ళ చిన్నారి చేతులతో పళ్ళాలు, గిన్నెలు తోమి ఆహారాన్ని, నీటిని ఏ విధంగా వృధా చెయ్యకూడదో నేర్చుకున్నారు. పరిసర వాతావరణాన్ని సృష్టించుకోవడం, క్రొత్త క్రొత్త సామర్థ్యాలను నేర్చుకోవడం వంటి వాటిని ఈ వేసవి శిబిరంలో పిల్లలు నేర్చుకున్నారు.




### తిరువనంతపురం

కేరళలోని తిరువనంతపురం సెంటరు ఏప్రియల్ 20 రోజున ఒక రోజు కార్యక్రమం కోసం పిల్లలను తల్లిదండ్రులతో సహా ఆహ్వానించింది. మన వాలంటీర్లు ఇంటింటికి తిరిగి అందించిన ఆహ్వానానికి స్పందించి మొత్తం 52మంది పిల్లలు (అందులో 12 మంది మాత్రం అభ్యాసీల పిల్లలు) శ్రద్ధతో పాలుపంచుకున్నారు. కథలు చెప్పడం, డ్రాయింగు, పెయింటింగు, ఆటలు మొదలైనవి నిర్వర్తించారు. సంపదను మూటగట్టుకోవడంలోని నిరర్థకతను తెలిపే ఒక నాటికను అభ్యాసీల పిల్లలు వేశారు.

అందరికి చక్కని మధ్యాహ్న భోజనం పెట్టారు. పిల్లలు ఆటపాటలలో నిమగ్నమై ఉండగా, తల్లిదండ్రులు ఆధ్యాత్మికత గురించి, సహజమార్గ ధ్యానం గురించి విన్నారు. రోజు చివరన వారిలో చాలమంది సాధనను మొదలు పెట్టడానికి ఉత్సాహం చూపించారు.




### నంజన్‌గూడు



నంజన్‌గూడు మైసూరుకు దగ్గరలో ఉన్న చిన్న టౌను. ఈ సంవత్సరం ఏప్రియల్ 13 నుండి ఒక నెల పాటు వేసవి శిబిరాన్ని స్కూలు పిల్లలకోసం మన మిషను వాలంటీర్లు నిర్వహించారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించారు. ఇది వరసగా మూడవ సంవత్సరం దీనిని శ్రీనీల కంఠేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీ స్కూలులో నిర్వహించారు.

మిషను ప్రార్థన చెప్పడం నుండి ఉదయం ప్రారంభమై, పిల్లలు వేరు వేరు కార్యక్రమాల్లో, అంటే పెయింటింగు, చేతిపనులు, పాటలు, సంగీతం, క్విజ్, వగైరా కార్యక్రమాల్లో నిమగ్నమయ్యేవారు. వివిధ పాఠశాలల నుండి, దగ్గర లోని గ్రామాలనుండి కలిసి 150 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. పిల్లలు చేసిన పనులు, తల్లిదండ్రులు దర్శించే నిమిత్తం ఏర్పాటు చేయ బడ్డాయి.

మే 11వ తేదీన, ముగింపు ఉత్సవానికి సో॥ ప్రభాకర్ బెంగుళూరు నుండి ఎగ్జిబిషను ప్రారంభించడానికి వచ్చారు. మైసూరు నుండి వచ్చిన సో॥ శ్రీనివస్, స్కూలు ప్రధానోపాధ్యాయుని సో॥ రత్నాభట్టాచార్జీలు ముఖ్య అతిథు లుగా ఉన్నారు. సంస్థ అధ్యక్షులు శ్రీ కె.బి. సోమశేఖర్‌గారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు తాకిడికి మృగ్యమైపోతున్న సాంఘిక విలువలను మరల పెంపొందింపజేయడానికి ఇదే తగిన తరుణమని అన్నారు.

## అహ్మదాబాదులో 19 లోపు పిల్లలకు ఆటవిడుపు

19 సంవత్సరాలలోపు పిల్లలు (teenagers) జీవితపు అతి ముఖ్య కూడలిలో ఉంటారు. వాళ్ళు తమ జీవితం గురించి కలవరపరచే లక్షణాలకు లోనవుతూ ఉంటారు. అహ్మదాబాదు సెంటరునుండి 19 మంది పిల్లలు స్థానిక ఆశ్రమం లో మేనెల 24, 25 తేదీలలో కలిసి ఒక వర్కుషాపుకు హాజరయ్యారు. జీవితంలో విలువల అవసరాన్ని భర్తీ చేయడానికి, అంతరూ కలిసి నేర్చుకోవ దానికి దీనిని చేపట్టారు. వాళ్ళు చేయవలసిన కార్యక్రమాల్ని వాటి రూపురేఖ లను తయారుచేసుకుని, తర్కం, అర్థం, యోగ్యత, ప్రసంగం వంటి విషయా లలో వాళ్ళ వాళ్ళ పాత్రలను పంచుకున్నారు.

నిజ జీవితంలో సంభవించే సన్నివేశాలను చిన్న నాటికలలాగ ప్రదర్శించి, కోపము, ఆశాభంగము, ప్రతికూల భావనలు మొదలైన వాటిని ఎదుర్కో వలసిన అవసరాన్ని చక్కగ ప్రదర్శించారు. అందులో బడ్జెట్ మీద అభ్యాసం పిల్లలకు మంచి ప్రేరణ కలిగించేదిగా ఉన్నది. రూ.10,000/-లలో నెలవారి బడ్జెట్ ప్రణాళిక రూపొందించమన్నారు. దీనివలన వాళ్ళకు డబ్బు విలువ, తల్లిదండ్రుల ఆర్థిక ఇబ్బందులు అర్థమయ్యేలా చేసి, కోర్కెలనుండి అవసరా లను వేరుచేసే విధానం నేర్పడం జరిగింది.

మిషను పుస్తకాలను, పత్రికలను చదవడం గురించి న్యాయము, క్రమశిక్షణ, సత్యము వంటి విషయాల మీద చిత్రపటాల (charts) ద్వారా వ్యక్తిగతంగా ప్రదర్శించారు. జీవితంలోని ప్రాధాన్యతలు ఒక గ్రూపు ఆట ద్వారా చక్కగా విశదీకరించారు.

డా॥ జితేంద్ర జేత్వా జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేసుకోవడం గురించి ప్రసం గించగా సో॥ ఖార్ వాలంటరీ సేవా విధానము, దాని ఆచరణాత్మక పద్ధతి గురించి సభ్యులతో చర్చించారు. సో॥ సురేష్ రాజగోపాలన్ మంచి నడతను నేర్చుకోవలసిన అవసరాన్నీ, మనలో మార్పు రావడానికి మన మిషను ప్రార్థన యొక్క ఉపయోగాన్ని విడమర్చి చెప్పారు.

శనివారం సాయంత్రం, ఆదివారం మధ్యాహ్నం పిల్లలకు సినిమా చూపించారు. వాళ్ళ వాళ్ళ సలహాలు, ఫిర్యాదులు మనసు విప్పి చెప్పమని పిల్లలను ప్రోత్సహించారు.




## హైదరాబాదులో సహజ శిబిరం

తూంకుంట జోనల్ ఆశ్రమంలో 2008 మే 9 నుండి 11వ తేదీ వరకు 9-17 సంవత్సరముల మధ్య వయసుగల పిల్లలకు సహజ క్యాంప్ పేరిట నిర్వహింప బడింది. తరువాత రెండు రోజులలో పిల్లలు ఆటల నుండి విలువల ఆధారిత మరియు మనసుకు పదును పెట్టే చర్చలకు, లైబ్రరీలోని పుస్తకాల వైపుకు ఎంతో శ్రద్ధతో తిరిగారు. వేసవి కావడం, ఎండలు మండిపోతుండడం వలన, మధ్యాహ్నాలు లోపల ఆడే ఆటలకు, ఇతర కార్యక్రమాలకు (అంటే చదరంగం, క్యారంబోర్డు, పజిళ్ళు, వేదగణితం వగైరా) కేటాయించారు. సాయంత్రాలు ఆరుబయట కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద పిల్లలు వాళ్ళకు నచ్చిన ఆటలు ఎన్నుకోగా, చిన్నవాళ్ళు సంతోషాన్ని, ఆనందాన్ని పంచిన ఆటలు ఆడారు. శనివారం సాయంత్రం, ఆదివారం మధ్యాహ్నం పిల్లలకు సినిమా చూపించారు. వాళ్ళ వాళ్ళ సలహాలు, ఫిర్యాదులు మనసు విప్పి చెప్పమని పిల్లలను ప్రోత్సహించారు.

## ఇండోర్




ఇక్కడ 2008 మే 18 వ తేదీన యువత కోసం ఒక కార్యక్రమాన్ని నిర్వహించారు. మన మిషను పుస్తకా లలో నిక్షిప్తమై ఉన్న అనంతమైన జ్ఞానము, వివేకాన్ని బయటికి తీసి అందించడమే దీని ముఖ్యోద్దేశము. ఈ కార్యక్రమం కోసం మూడు వారాల ముందు నుండి 25 మంది శ్రద్ధగల యువకులు తయారు కావడం మొదలుపెట్టారు. సభ్యులందరిని నాలుగు జట్లు - ప్రేమ,వైరాగ్యం, జ్ఞానం, భక్తి - గా విభజించారు. ప్రతి జట్టుకు ఒక పుస్తకం చదవడానికి, దానిని ప్రజెంట్ చెయ్యడానికి నిర్ణయించారు. సోదరులు సురేంద్ర త్రిపాఠి, భూపేంద్ర భాతోర్, సచిన్ ఖండేకర్, అమిత్ భాటోర్‌లు ఈ జట్లకు అనుసంధానకర్తలుగా వ్యవహరించారు. ప్రతి జట్టుకు ఒక సీనియర్ అభ్యాసీని, తమ ప్రావీణ్యతను పంచడానికి ఇచ్చారు. సో॥ రాజేష్ రావేర్కర్, సో॥ రమాకాంత్ అగర్వాల్ సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఒకే పుస్తకంలో అన్నిరకాల సందేశాలు ఎలా ఉంటాయో, అవి వివిధ కోణాలలో, వివిధ రకాలైన భావాలను ఎలా అందివ్వగలదో చూస్తే ఎంతో ఆశ్చర్యం వేసింది. ఏదో ఒక రోజు, వారి దీవెనలతో మనం ముందే ఏర్పరచుకున్న భావాలనుండి బయటపడి, ఈ దివ్యమైన వ్రాతలలో వారు మనకేమి చెప్పదలచుకున్నారో దానినే మనం యదార్థంగా అర్థం చేసుకో గలిగేలా మనం మారగలుగుతామని మేము గట్టిగా నమ్ముతున్నాము.

## పిల్లల సెంటరు, జైపూర్



మే, 11వ తేదీన దాదాపు 40 మంది 3-17 సంవత్సరాల మధ్య వయస్కులు తమతమ నైపుణ్యాన్ని రెండు గంటలసేపు ప్రదర్శించారు. మాస్టరుగారి పట్ల ప్రేమను పంచే విలువ లతో కూడిన కథలు, పద్యాలు, పాటలు వినిపించారు. రెండు నాటికలు కూడ ప్రదర్శించారు. ఈ రెండు నాటికలూ, "మతం విడదీస్తే ఆధ్యాత్మికత కలుపుతుంది" అనీ, "భగవంతుడు సర్వవ్యాపి" అనీ సందేశాన్ని పంచాయి. ఈ కార్యక్రమాలకోసం పిల్లలు చాలకాలం నుండి ప్రతి ఆదివారం పిల్లల సెంటరులో తయారుచేసుకునే వారు.

పిల్లల నైపుణ్యాన్ని చూసి, ప్రేరణ పొంది, కొంతమంది యువకులు కూడ గ్రూపు పాటలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతానికి మాస్టరుగారి సమక్షాన్ని గట్టిగా అనుభూతి చెందారు. మొత్తానికి తమతమ భావాలను విప్పిచెప్పగలిగిన పిల్లలకు, మాస్టరుగారి ప్రేమ, రక్షణల్లో ఎదుగుతున్న పిల్లలను చూసిన అభ్యాసీలకు ఇది ఒక సుందరమైన అనుభవం.



SRCM
# ఎకోస్ ఇండియా
జులై 2008 సభ్యులకు మాత్రమే సంపుటి 1 సంచిక 4

## కాంతి కేంద్రాలు

### మరో హిమాలయ ముఖద్వారం - పితోరాఘర్

“ఆశ్రమాన్ని నేను కాంతికేంద్రంగా అన్నాను. సమయం ఆసన్నమైందని భగవంతుడు భావించినప్పుడు, తేజోమయ లోకం (brighter world) యొక్క ద్వారాలు తెరుచుకోవడానికి ఆయన అనుమతిస్తాడని ఒక పురాతన ఐతిహ్యము. అందులో మొదటి ద్వారము అసాధారణ వ్యక్తిత్వము. వారే ఈ ద్వారాలను స్థాపిస్తారు. బోధనలు ప్రదానం చేస్తారు. సందేశాన్నిస్తారు. పిలుపు నందిస్తారు. ప్రజలు రావడానికి, ఒకచోట సమావేశమవ్వడానికి, అక్కడి నుండి వెళ్ళవలసినచోటికి బయలుదేరడానికి, అక్కడ మనం ఆశ్రమాలు నిర్మిస్తాం. దానిని సరియైన విధంగా ఉపయోగించినట్లైతే, యదార్ధభావంలో తేజోమయ లోకానికి అది ముఖద్వారము”. 2004 డిసెంబరు 19వ తేదీన పితోరాఘర్ ఆశ్రమాన్ని ప్రారంభిస్తూ మాస్టరుగారు అన్న మాటలివి.



ఈ ఆశ్రమం పితోరాఘర్ జిల్లాలో 5,400 అడుగుల ఎత్తున, సత్కోల్‌కు 150 కిలోమీటర్ల ఈశాన్యాన ఉన్నది. మాస్టరుగారే స్వయంగా డిజైన్ చేసిన ఈ ఆశ్రమం హిమాలయాల క్రింది పర్వతాలలో ఒదిగి ఉండి ముత్యపుచిప్పలో ఒదిగి ఉన్న ముత్యంలా దర్శనమిస్తుంది. దీనికి తూర్పున నేపాల్, ఉత్తరాన టిబెట్ ఉన్నాయి. ఐదువందల మంది అభ్యాసీలు పట్టే ధ్యానమందిరంతో బాటుగా, మాస్టరుగారి కాటేజి, వంటశాల, మరొక గది వంటి సదుపాయాలు కూడ సమకూర్చబడ్డాయి.




ఆశ్రమం కట్టడానికి కావలసిన కట్టడపు సామాన్లన్ని క్రింది నుండి, దాదాపు 150 కిలోమీటర్లు దూరం పర్వతంపైకి తీసుకురావలసి రావడం వలన, ఆశ్రమ నిర్మాణం ఒక పెద్ద యజ్ఞం (saga) చేసినట్లయింది. నిర్మాణం పనులు 2004 ఏప్రియల్‌లో ప్రారంభమయ్యాయి. మాస్టరుగారి కృపవల్ల అది తొమ్మిది నెలల రికార్డు సమయంలో పూర్తి అయ్యింది. ఇక్కడ ఇంకా డార్మిటరీ లేదు కనుక ముందస్తు అనుమతి లేనిదే అభ్యాసీలనెవరినీ దీనిని సందర్శించ డానికి మాస్టరుగారు అనుమతించడం లేదు.





To subscribe to this Newsletter please visit http://www.srcm.org/centers/as/in/newsletter/index.jsp
For feedback, suggestions and news articles please send email to in.newsletter@srcm.org

© 2008 Shri Ram Chandra Mission ("SRCM"). All rights reserved.
“Shri Ram Chandra Mission", "Sahaj Marg", “SRCM”, “Constant Remembrance” and the Mission's Emblem are registered Trademarks of Shri Ram Chandra Mission.
This message may be edited for content and is intended exclusively for the members of SRCM.